విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శుక్రవారం 4 ఏప్రిల్ 2025 పేజీలు : 7 వేల : 2.00


## హైదరాబాద్ లో భారీ వర్షం

### అధికారులను అప్రమత్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్ లోఓ గురువారం భారీ వర్షం పడింది. అరగంటపాటు కురిసిన విధ్వంసం సృష్టించింది. ఈ నేపథ్యంలో స్థానిక అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్? రెడ్డి అన్ని డిపార్ట్?మెంట్లను ఆదేశించారు.రోడ్లపై ఎక్కడపడితే ట్రాఫిక్? స్థంభించడంతో... సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేసి వాహనదారులు త్వరగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్‌ను ఆదేశించారు. . అన్ని శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు.తెలంగాణ వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై నీటి నిల్వలు లేకుండా ట్రాఫిక్ సమస్యలు, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా విభాగాలు సమన్వయంతో పని చేయాలని సీఎం ఆదేశించారు.తెలంగాణలో గురువారం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. భారీ వర్షం, ఈదురుగాలులతో రాజధాని హైదరాబాద్ నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అర గంటసేపు వర్షంతో హైదరాబాద్ రోడ్లనీ చెరువులను తలపిస్తున్నాయి. పలు చోట్ల ఈదురుగాలులతో చెట్లు విరిగిపడ్డాయి. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి మరో నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

## పదేళ్ల పాలనలో రాష్ట్రం నాశనమైంది మెదక్ ఎమ్మెల్యే



గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో రాష్ట్రం నాశనమైందని, కమీషన్లతో మూటలు నింపుకున్నారే తప్ప అభివృద్ధి చేయలేదని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు.గురువారం స్థానిక ఓ ఫంక్షన్ హాల్ లో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. అంతకుముందు పాపన్నపేటలో కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీవో రమాదేవితో కలిసి సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రోహిత్ రావు మాట్లాడుతూ.. గత పాలకుల మాదిరి మన పార్టీ వాడా ఇతర పార్టీ వాడా అని చూసుకుంటూ సంక్షేమ పథకాలు అందించే వారని ధ్వజమెత్తారు.మన ప్రజా ప్రభుత్వం లో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు చేరవేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ప్రజలు పురుగుల అన్నం తిన్న పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేపట్టామని, దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఆనందం వెల్లి విరుస్తోందన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే కాకుండా కొత్త పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామన్నారు. ఆహార భద్రత కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు నరేందర్ గౌడ్, ఆకుల శ్రీనివాస్, శ్రీకాంతప్ప, నిటలాక్ష ప్ప, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రోజులు బీఆర్ఎస్‌వే



రాబోయే రోజులు బీఆర్ఎసవేనని ఆ పార్టీ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు.రానున్న రోజుల్లో బీఆర్ఎసకు తిరుగుండదని, ప్రజలు కాంగ్రెస్ మోసాన్ని అర్థం చేసుకున్నారని చెప్పారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని ఫామ్‌హౌసలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ జిల్లా అధ్యక్షులతో బుధవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఉమ్మడి మెదక్ జిల్లా సమన్వయకర్తగా హరీశ్‌రావు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమన్వయకర్తగా వేముల ప్రశాంత్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ప్రత్యేక చొరవ తీసుకొని సభకు పెద్ద ఎత్తున ప్రజలను తరలించాలని పిలుపునిచ్చారు. పది లక్షల మంది తరలివచ్చే సభకు సరైన వాహనాలను ఏర్పాటు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావు, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.సి.యు లో సంబరాలు..

### వర్షంలో పాటలు పాడుతూ చిందులేసిన విద్యార్థులు



హెచ్.సి.యు సమీపంలోని కంచ గచ్చిబౌలి భూముల్లో జరుగుతున్న అన్ని పనులను తక్షణమే ఆపేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు విద్యార్థులు చేసిన నిరసనలకు అనుకూలంగా సుప్రీం తీర్పు ఇవ్వడంతో హెచ్‌సీయూలో సంబరాలు హోరెత్తాయి.ఈ సందర్భంగా విద్యార్థులు సంబరాలు అంబరాన్ని తాకాయి. విద్యార్థులంతా వర్షంలోనే పాటలు పాడుతూ, డాన్స్ లు వేస్తు సంబరాలు చేసుకున్నారు. సుప్రీం ఆదేశాలతో బీఆర్ఎస్ నేతలు సైతం సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. 'ఇది విద్యార్థుల విజయం' అంటూ పోస్టులు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని కాపాడుకునేందుకు పోరాటం కొనసాగిస్తామని హెచ్‌సీయూ విద్యార్థులు తేల్చి చెబుతున్నారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీం కోర్టు ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## అకాల వర్షాల ఎఫెక్ట్...

### పిడుగుపడి ఇద్దరు మహిళలు మృతి




పేదోళ్లకు రెక్కాడితేకాని డొక్కాడదు.. వానొచ్చినా.. వరదొచ్చినా వ్యవసాయ కూలీలు.. కూలి పనికెళితేనే పొట్ట నిండేది. అలా కూలి పని చేసే ఇద్దరి మహిళలను అకాల వర్షం పొట్టన పెట్టుకుంది.పూర్తి వివరాల్లోకి వెళ్తే... నాగర్ కర్నూల్ జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మహిళలు మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో మహిళ సుంకరి లక్ష్మమ్మ, గాయపడగా ఆమెను స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అకాల వర్షాలతో అన్నదాతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు ఉరుములు, పిడుగులతో కూడిన వర్షాలు పడుతుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. పనికోసం వెళ్లిన వారు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో మృతుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.ఇదిలా ఉంటే వాతావరణ శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆదిలాబాద్?,మంచిర్యాల, నిర్మల్?, కుమరం భీం, నిజామాబాద్?, కామారెడ్డి జిల్లాలకు ఆరెంజ్? ఎలెర్ట్? జారీ చేసింది. మరో నాలుగు రోజులపాటు ( ఏప్రిల్? 3 నుంచి) ఉరుములు.. మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం

## సొమ్ము కేంద్ర ప్రభుత్వానిది సోకు రాష్ట్ర ప్రభుత్వానిది



**గజ్వేల్ ఏప్రిల్ 03(మన వార్త ప్రతినిధి జీ మురళి )**
బిజెపి గజ్వేల్ అసెంబ్లీ కో కన్వీనర్ ఎలకంటి సురేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు ఇస్తున్నటువంటి రేషన్ బియ్యంని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు. అయితే ఈ సన్న బియ్యం 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందిఅని.ఒక్క కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలజేయడం జరిగింది. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు అని ముందుగా ప్రజలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ఆరు గ్యారెంటీలు అమలు పరచాలని డిమాండ్ చేయడం జరిగింది.

## వేములవాడ విలీన గ్రామమైన 5, 6 వార్డులలో కాంగ్రెస్ పార్టీ నాయకుల పాదయాత్ర




**వేములవాడ , ఏప్రిల్ 03 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**
వేములవాడ విలీన గ్రామమైన 5,6 వార్డులలో జై భీమ్ జై బాపు జై సమిధన్ పాదయాత్రను ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ అవేజ్, వేములవాడ ఇన్చార్జ్ చంద్రకళ మాట్లాడుతూ బిజెపి టిఆర్ఎస్ లు రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నాయని వారన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బిజెపి, టిఆర్ఎస్ రెండూ ఒకటేనని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అధికార ఖర్చు 15 నెలల అవుతుంది 15 నెలల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు ప్రతి పేదవాడికి అన్ని సంక్షేమ పథకాలు అందాలని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని వారన్నారు. ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందిస్తున్న ఘనత, కాంగ్రెస్ పార్టీ అని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ప్రజలను వారిని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరం రాకేష్ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ నాయకులు కూరగాయల కొమురయ్య, చిలువేరి శ్రీనివాస్, బొజ్జ భారతి, నాగుల విష్ణు, అన్నారం శ్రీనివాస్, పీర్ మహ్మద్, నాగుల రాము, పుల్కం రాజు, ముప్పిడి శ్రీధర్, కోయల్ కార్ మస్తాన్, అరుణ్ తేజ చారి, అంబాటి చందు, కొలకాని రాజు, అప్పనపల్లి నరేష్, కొక్కుల బాలు, నేరెళ్ల శ్రీధర్, షాహిద్, మైలారం రాము, కుమ్మరి శేఖర్, తదితరులు ఉన్నారు.

## పోరాట స్ఫూర్తికి ప్రతీక దొడ్డి కొమురయ్య, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**వేములవాడ , ఏప్రిల్ 03 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**
భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. తెలంగాణ కోసం పోరాడి అమరుడైన తొలి వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచారన్నారు. గురువారం కలెక్టరేట్ లో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు ముఖ్య అతిథిగా హాజరై దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ తో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. భూమి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి ప్రాణాలు కోల్పోయిన దొడ్డి కొమురయ్య పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, జిల్లా బిసి అభివృద్ధి అధికారి రాజ మనోహర్, బిసి నాయకులు, గొల్ల, కురుమ సంఘాల నాయకులు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం




**-దేశ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటగా శ్రీకారం..**
**-సంపన్నుడికి సామాన్యుడికి సమాన భోజనం..**
**-ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ..**
**-సన్న బియ్యం పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి..**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం దేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టమని దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సామాన్యులకు సంపన్నులకు సమాన భోజనం అందించాలన్న ఉద్దేశంతో సన్నబియ్యాన్ని పంపిణీ చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రోజు భువనగిరి నియోజకవర్గం వలిగొండ మండల కేంద్రాంలోని రేషన్ దుకాణాలలో ఆయన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి హాజరై లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రభుత్వానికి రూ 5173 కోట్ల రూపాయలు అదనంగా భారం పడుతుందని అయినా నిరుపేదలు సైతం సన్న బియ్యంతో భోజనం చేయాలన్న తలంపుతో ఈ సాహసోపేతమైన నిర్ణయం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్నట్లు తెలిపారు.గతంలో దొడ్డు బియ్యాన్ని సరఫరా చేసే సమయంలో రేషన్ బియ్యం పక్కదారి పట్టేవని , అక్రమ రవాణా జరిగేదని నేడు సన్న బియ్యం పంపిణీతో అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు , మండల ఎమ్మార్వో రేషన్ డీలర్లు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లక్ష్యం మేరకు యువ వికాస రుణాలను సకాలంలో పంపిణీ చేయాలి

# జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**-రాజీవ్ యువ వికాసం పై బ్యాంకర్లతో సన్నాహక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్..**
**వేములవాడ, ఏప్రిల్ 03 ( మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి )**
యువ వికాసం అమలుకు ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యం మేరకు రుణాలను సకాలంలో పంపిణీ చేయాలనీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రాజీవ్ యువ వికాసం పై బ్యాంకర్ల తో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం క్రింద మంజూరు చేసే యూనిట్ లకు మున్సిపాలిటీ, మండలాల పరిధిలో ఉన్న బ్యాంకులకు లక్ష్యాలను నిర్దేశించడం జరుగుతుందని, సబ్సిడీ మంజూరైన యూనిట్ లకు తప్పనిసరిగా బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేసి యూనిట్ గ్రౌండింగ్ లో బ్యాంకులు తమ సహకారం అందించాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పరిశీలన,తుది ఆమోదం సమయంలో బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ సైతం హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. స్క్రినింగ్ కమిటీ సమావేశాల్లో హాజరు కావాలని, మండల స్థాయి అధికారులతో సమన్వయంలో ఉంటూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం విజయవంతం చేయాలని అన్నారు.వివిధ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కొరకు రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఈ పథకం క్రింద ఓబిఎంఎస్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన డాక్యుమెంట్ ల పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఆధార్, కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర లోపు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల లోపు) మొదలైనవి అవసరమని,నిర్దేశించుకున్న లక్ష్యాలను సరి చూసుకుని దరఖాస్తుల స్క్రూటినీ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్, యు.బి.ఐ బ్యాంక్ రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి, ఎస్.బి.ఐ. రీజినల్ మేనేజర్ వెంకటేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్,వివిధ బ్యాంక్ కంట్రోలర్స్ , బ్యాంక్ మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 3 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** :మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో ముఖ్యమంత్రి సహాయనిది ద్వార వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయాన్ని కోరుతూ దరఖాస్తు చేసుకున్న వారికి డివిజన్ల వారిగా సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి.అల్వాల్ డివిజన్లో ఆరుగురు లబ్ధిదారులు,వెంకటాపురం డివిజన్లో అయిదు మంది లబ్ధిదారులు మౌలాలి డివిజన్లో ఇద్దరు లబ్ధిదారులుఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్లో ఇద్దరు లబ్ధిదారులు మల్కాజిగిరి డివిజన్లో నలుగురు లబ్దిదారులకు, మొత్తం ఏడు లక్షల నలభై నాలుగు వేల రూపాయలు విలువగల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, రావుల అంజయ్య మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, జె.ఏ.సి.వెంకన్న,అనిల్ కిషోర్ అమీనుద్దిన్,రాము యాదవ్,వాసగోని శ్రీనివాస్ గౌడ్,యాదగిరి గౌడ్,ఉష శ్రీ విజయ్ శేఖర్,సంతోష్ నాయుడు,వంశీ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నిందుతులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలి



**-అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై దృష్టి సారించి కఠినంగా వ్యవహరించాలి..**
**-జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్..**
**వేములవాడ , ఏప్రిల్ 03 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**
జిల్లా పోలీస్ కార్యాలయంలో మినీ కాన్ఫరెన్స్ హాల్లో వేములవాడ సబ్ డివిజన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నిందుతులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని,అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు.పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని,ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసులను దర్యాప్తు చేయాలన్నారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై దృష్టి సారించి కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి,పేకాట,పిడిఎస్ రైస్, గుడుంబా,ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాలు,అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలని,ఇతర చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.సైబర్ కేసులపై దృష్టి సారించి సాంకేతికత వినియోగించుకొని కేసులను చేధించాలని ఆదేశించారు.అదేవిధంగా గ్రామాలలో, పట్టణలలో ప్రజలకు, యువత సైబర్ నెరలపై, బెట్టింగ్ యాప్స్,గేమింగ్ యాప్స్ వాళ్ళ కలుగు అనర్ధాలపై అవగాహన కల్పించాలన్నారు.ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి, సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,మధుకర్, నాగేశ్వరావుఎస్.ఐ లు,ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా అందజేస్తున్న ఉచిత సన్న బియ్యం పంపిణీ



**-ప్రారంభించిన భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు..**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ ఇందిరానగర్ ఎల్బీనగర్ ఏరియాలో గల రేషన్ దుకాణాల వద్ద భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఈ పథకం ప్రవేశ పెట్టిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.ప్రస్తుతం దొడ్డు బియ్యం సరఫరా చేయబడుతున్నాయని కానీ దానిని తినకుండా కిలో రూ. 10కి రైస్ మిల్లర్లకు అమ్ముతున్నారు. రైస్ మిల్లర్లు బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి కిలో రూ. 50కి అమ్మి కోట్లు సంపాదించుకుంటున్నారన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యాన్ని అందించాలనే నిర్ణయం తీసుకుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిందని ఉచిత బస్సు , గృహ జ్యోతి , ఇందిరమ్మ ఇండ్ల పథకాలతో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్లు , రేషన్ కార్డులు అంద జేస్తామన్నారు. అదేవిదంగా యువతకు రాజీవ్ యువ వికాసం ద్వారా జీవనోపాధి కల్పిస్తామన్నారు. అన్ని వర్గాల వారికి మేలు చేసే కార్యక్రమం ప్రభుత్వం చేస్తుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందన్నారు..అయిన కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి అన్ని పథకాలను అందజేస్తున్నారన్నారు.నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ , మాజీ మున్సిపల్ చైర్మన్లు బర్రె జహంగీర్ , పోతంశెట్టి వెంకటేశ్వర్లు , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ , మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి నాయకులు కార్యకర్తలు తెల్ల రేషన్ కార్డుదారులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే మేనేజర్ కు వినతి పత్రం అందజేసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 3 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని:** మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సికింద్రాబాద్ లోని ర్యాలీలో హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ డివిజన్ ల మేనేజర్లను రైల్వే శాఖ డివిజన్ రైల్వే మేనేజర్ భర్తేష్ కుమార్ జైన్.లోకేష్ విష్ణోయి లను కలవడం జరిగింది. మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని రాధాకృష్ణ నగర్ వద్ద నూతనంగా నిర్మించిన రైల్వే స్టేషన్ కు రాధాకృష్ణ నగర్ స్టేషన్ గా నామకరణ చేయాలని. మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని ముంపును నివారించేందుకు కొత్తబస్తీ నాలా వద్ద రైల్వే టన్నల్ విస్తరించాలని. బొల్లారం బజార్ మరియు అల్వాల్ రైల్వే స్టేషన్ మధ్యలో నీ జనప్రియ అపార్ట్మెంట్ వద్ద ఆర్.యు.బి. ని విస్తరించాలని. అల్వాల్ డివిజన్ పరిధిలోని మహాబోధి స్కూల్ వద్ద స్మార్ట్ వాటర్ ఆర్.సి .సి బాక్స్ డ్రైన్ గా మారుస్తే ప్రజలకు వరద ముక్కు నుండి విముక్తి కలుగుతుందని వెంటనే పనులు చేయించాలని. మౌలాలి డివిజన్ పరిధిలోని జెడ్.టి.సి.హనుమాన్ నగర్ లో డ్రైనేజీ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని. మౌలాలి టిఎస్ఐఐసి/ఐ ఎల్ ఏ ఇండస్ట్రియల్ లో ఏరియాలో సివరేజి లైన్ ఏర్పాటు చేయాలని.మరియు శ్రీనగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి. సబిత అనిల్ కిషోర్ గౌడ్. రావుల అంజయ్య.జగదీష్ గౌడ్. అమీనుద్దీన్. ఢిల్లీ పరమేష్.అనిల్. ఉషశ్రీ సంతోష్ నాయుడు. శరన్ గిరి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి



**–డాక్టర్ ఏ శేఖర్ చంద్రశేఖర్..**

**జహీరాబాద్, ఏప్రిల్ 3 (మన వార్తా):** దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ శాసన సభ నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ పుపునిచ్చారు. జహీరాబాద్ నియోజకవర్గం మొగుడాంపల్లి మండల కేంద్రంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. చంద్రశేఖర్, టీపీసీసీ సభ్యులు ధనలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్ మాక్సూద్, జహీరాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్ లు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రశేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని, రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మొడంపల్లి మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే ఎనిమినేటర్లకు ఇవ్వాల్సి ఇన్సెంటివ్ వెంటనే చెల్లించండి



**మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 3 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నసమగ్ర కుటుంబ సర్వేలో పనిచేసిన ఎనిమిరేటర్లకు ఇన్సెంటివ్ వెంటనే ఇవ్వాలని లేని పక్షంలో పోరాటానికి సిద్ధమవుతారని కమిషనర్ కి లెటర్ అందజేసిన అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని ఎన్యుమరేటర్స్ సమగ్ర కుటుంబ సర్వే చేయించుకుని ఐదు నెలలు పూర్తయినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం ఇస్తానన్న ఇన్సెంటివ్ ఎ న్యుమరేటర్ల ఖాతాలో చేరలేదు.పగలు రాత్రి అని తేడా లేకుండా ఎప్పుడంటే అప్పుడు అధికారులు ఒత్తిడి చేసి మరి సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేయించుకున్నరు కానీ ఇన్సెంటివ్ గురించి అడిగితే మాత్రం మాకు తెలియదు పై నుంచి రాలేదు అని మభ్యపెట్టే మాటలు చెబుతున్నారు.అధికారంతో సర్వే చేయించుకున్నప్పుడు ఇవ్వాల్సిన ఇన్సెంటివ్ కూడా ఇప్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది కాబట్టి అధికారులు వెంటనే స్పందించి ఎనిమరేటర్స్ కు రావాల్సిన ఇన్సెంటివ్ ఇప్పించాలని కోరుతూ లెటర్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కోమలత అల్వాల్ సర్కిల్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఉచిత సన్న బియ్యం పంపిణీ ఒక చారిత్రాత్మక నిర్ణయం



**–ప్రారంభించిన భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్టారెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ దుకాణాల ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని గురువారం రోజు వడపర్తి , బి.యన్ తిమ్మాపురం , అనిజిపురం , నందనం గ్రామలలో మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర%శీ%లో లేని విధంగా మన రాష్ట్ర%శీ%లో సంపన్నులకు సామన్యులకు సమానంగా ఉచిత సన్న బియ్యం పంపిణి చేస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి , భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి , జిల్లా మంత్రి , కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , కుంభం అనిల్ కుమార్ రెడ్డికి , భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి , మండల కార్యదర్శి ఉడుత ధనకోటి యాదవ్ , మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ షానూర్ బాబా , గ్రామ శాఖ అధ్యక్షుడు జిన్న సత్తయ్య , యూత్ అధ్యక్షుడు ఉచ్చంతల రాజు , మాజీ వార్డ్ మెంబర్ ఎర్ర మహేష్ , మాజీ ఉపాధ్యక్షుడు ముడుగుల ఆనందం , సంకూర్ శ్రీకాంత్ , శ్రీరాములు , జూపల్లి ఉమేష్ , సత్తయ్య , తిమ్మాపురం మాజీ సర్పంచ్ పిన్నం లత రాజు , జిన్న మల్లేష్ , రావుల నందు , అనాజిపురం బోల్లేపల్లి అశోక్ , ఉప సర్పంచ్ మైలరాం వెంకటేష్ , ఎదునూరి ప్రేమలత మల్లేష్ , నందనం మాజీ ఎంపిటిసి మట్ట శంకర్ బాబు , గ్రామ శాఖ అధ్యక్షుడు కొండపురం చంద్రమౌళి , మాజీ సర్పంచ్ సత్యనారాయణ , యుత్ అధ్యక్షుడు మట్ట బాలరాజు , ములుగు లక్ష్మయ్య ఆయ గ్రామల అధికారులు మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాద్ నుంచి యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ ప్రాజెక్టు ఎప్పటిలోపు పూర్తవుతుంది



**–పార్లమెంట్లో ప్రశ్నించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఢిల్లీ పార్లమెంటు సమావేశాలలో భువనగిరి పార్లమెంటు సభ్యులు సామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎంఎంటీఎస్ ప్రాజెక్టుతో ఘట్కేసర్ యాదాద్రి వాసులకు ఉద్యోగాలతో పాటు ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. కావున కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రాజెక్టు నిర్మాణం కోసం పూర్తి నిధులను మంజూరు చేసి తరగతిని పూర్తి చేయాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు.ఈ ప్రాజెక్టును ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం బడ్జెట్లో కేటాయించిన నిధులు పూర్తి చేయడానికి కావలసిన నిధులు ఎంతో వివరాలు తెలుపలన్నారు.గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిధులు వెచ్చిస్తామని కేంద్రానికి ఏమైనా హామీ ఇచ్చిందా.అని పార్లమెంటులో ప్రశ్నించిన ఎంపీ చామల కిరణ్.చామల ప్రశ్నలకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సమాధానం. 1.2 నిష్పత్తిలో రైల్వే మంత్రిత్వశాఖ తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలతో 2016 లో ఎంఎంటీఎస్ ప్రాజెక్టు ప్రారంభించింది. 279 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇంకా చెల్లించలేదని అశ్విని వైష్ణవ్ సమాధానం ఇచ్చారు. ఘట్కేసర్ నుంచి యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిఎస్ ప్రాజెక్టుకు 2016లో కేంద్రం నిధులు మంజూరు చేసింది.కానీ రాష్ట్ర ప్రభుత్వం తమ వాటా నిధులు చెల్లించకపోవడంతో ప్రాజెక్టు పెండింగ్లో ఉందని కేంద్ర మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వమే పూర్తి నిధులతో ఘట్కేసర్ యాదగిరిగుట్ట ఎంఎంటీఎస్ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**–ధరణి దరఖాస్తుల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్..**

**వేములవాడ , ఏప్రిల్ 03 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):** జిల్లాలోని పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ధరణి దరఖాస్తుల పై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.మండలాల వారీగా తహసిల్దార్, ఆర్డిఓ, అదనపు కలెక్టర్ వివిధ స్థాయిల్లో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తుల, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 13 మండలాల్లో మొత్తం 331 ధరణి దరఖాస్తుల తహసిల్దార్ వద్ద, 61 ఆర్డిఓ వద్ద, 16 అదనపు కలెక్టర్ వద్ద పెండింగ్ ఉన్నాయని అన్నారు. జిల్లాలో మొత్తం పెండింగ్ ఉన్న 408 ధరణి దరఖాస్తులను వారం రోజుల లోపు పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మన జిల్లాలో అధికంగా ధరణి దరఖాస్తుల పెండింగ్ లేనందున పూర్తి స్థాయిలో డిస్పోస్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారులు రాధా భాయి, రాజేశ్వర్, అన్ని మండలాల తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## వజ్ర ఎంక్లేవ్ ప్రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యు లు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు



**మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 3 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్ లో వజ్ర ఎంక్లేవ్ ప్రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేస్తారు. వజ్ర ఎంక్లేవ్ లో 160 కె.వి సామర్థం గల ట్రాన్స్ఫార్మర్ను ఎమ్మెల్యే మంజూరు చేయించినందుకు. అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో సి రోడ్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్. నాయకుడు ప్రశాంత్ రెడ్డి. కాలనీ వైస్ ప్రెసిడెంట్. అనురాధ. కార్యదర్శి శ్రీధర్. అమరేశ్వర. రామ్మోహన్. కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లిలో ఉచిత సన్న బియ్యం పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి




**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పోచంపల్లి మండల కేంద్రంలోని రాష్ట్ర ప్రభుత్వం చౌకదారల దుకాణాల ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానంలో భాగంగా గురువారం రోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఏప్రిల్ ఒకటో తారీఖున హుజూర్ నగర్ లో సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని , ఇది దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలోనే సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని..ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయమని , నేడు భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో సన్న బియ్యం పంపిణి చేయడం ఆనందంగా ఉందని , పోచంపల్లి మున్సిపల్ పరిధిలో మొత్తం 13 వేల కుటుంబాలకు లబ్ధి చేకూర్తుంది అని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యమని తెలిపారు. మహిళల కోసం ఫ్రీ బస్సు , ఉచిత కరెంటు , మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మొదలైన పథకాలన్నీ మహిళల కోసమే ఈ ప్రభుత్వం చేపట్టిందని కొనియాడారు. ఈ నెలలో రేషన్ కార్డులు , రాజీవ్ యువ వికాసం , తదితర పథకాల ద్వారా ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందని , మన రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్న గాని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తు ప్రజలందరికీ ఉపయోగపడే పథకాలను తీసుకొచ్చి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాల వలన నష్టపోకుండా చూస్తామని ఎమ్మెల్యే శ్రీ గణేష్ హామీ





**సికింద్రాబాద్ ఏప్రిల్ 3 మన వార్త ప్రతినిధి అంతోని :** రాజీవ్ రహదారి పై ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్ వరకూ నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ భూ సేకరణ, పునరావాస, పునరుపాధి కల్పనకై తిరుమలగిరి టీచర్స్ కాలనీ, కమ్యూనిటి సెంటర్ లో ఆస్తులు కోల్పోతున్న బాధితులతో ప్రభుత్వ అధికారులు నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. హైదరాబాద్ నగరం విస్తరిస్తుందని, వాహనాలు పెరిగిపోతున్నాయని ఈ నేపథ్యంలో రోడ్ల విస్తరణ అనివార్యమని ఎమ్మెల్యే అన్నారు. అయితే ఈ అభివృద్ధి కార్యక్రమాల వలన సామాన్యులు నష్టపోకుండా చూస్తామని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. స్వార్ధపూరిత ఆలోచనతో కొంత మంది అనుమానాలు సృష్టిస్తున్నారని వారి మాటలు నమ్మి ఆందోళనలో పడవద్దని ఎమ్మెల్యే స్పష్టత ఇచ్చారు. ఈ కారిడార్ లో భూములు కోల్పోతున్న వారికి మార్కెట్ రేటు కన్నా అధికంగా సంతృప్తి కరంగా పరిహారం ఇప్పించే బాధ్యత తనదని ఎమ్మెల్యే హామి ఇచ్చారు.కొంత మంది కోర్టు కు వెళ్లడం ద్వారా మిగతా వారందరికి నష్టం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా తిరుమలగిరి ఎమ్మార్వో కార్యాలయంలో ఒక కౌంటర్ ఏర్పాటు చేసి అధికారులు వాళ్ల సందేహాలు నివృత్తి చేస్తే సమస్య త్వరగా పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే సలహా ఇచ్చారు.ఈ సలహా పై వెంటనే అమలు చేస్తామని అధికారులు తెలిపారు.ఈ గ్రామసభలో పాల్గొన్న వారు అడిగిన పలు సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు డిఆర్ఓ వెంకటాచారి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (ల్యాండ్ ఆక్విజేషన్) శ్రీమతి అపర్ణ, ఓఎస్డి మనోహర్, తహసీల్దార్ అశోక్, హెచ్ఎండిఏ డిఈఈ సత్యప్రసాద్, ఏసిపి రమేష్ , కంటోన్మెంట్ అధికారులు, కాలనీ ప్రతినిధులు, ఎలివేటెడ్ కారిడార్ భూనిర్వాసితులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన తహసిల్దార్



**నార్సింగి(మన వార్త)ఏప్రిల్ 3** నార్సింగ్ మండలం వల్లూరు గ్రామంలో నాగభూషణం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక తహసిల్దార్ కరీం ప్రారంభించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు, ప్రతి ఒక్కరు సన్నబియ్యం తినాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ఇందిరమ్మ కమిటీ చైర్మన్ వినోద్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం.. సాహసోపేతమైన నిర్ణయం..



**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు:గోపగోని బస్వయ్య గౌడ్..**

**శంకరపట్నం:ఎప్రిల్03(మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**

పేదవాడి ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం సాహసోపేతమైన నిర్ణయం అని శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ అన్నారు.మండలంలోని నూతనంగా ఏర్పడ్డ అంబేద్కర్ నగర్ లో గురువారం స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్వయ్య గౌడ్ మాట్లాడుతూ.. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సామాన్యులకు, సంపన్నులకు సమాన భోజనం అందించాలన్న ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు.గతంలో దొడ్డు బియ్యాన్ని సరఫరా చేసే సమయంలో రేషన్ బియ్యం పక్కదారి పట్టేవని,అక్రమ రవాణా జరిగేదని,కానీ నేడు సన్న బియ్యం పంపిణీతో అవినీతి అక్రమలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు.ఈ సాహసోపేతమైన నిర్ణయం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోవడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రివర్గానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ గార్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కనుకుంట్ల సాగర్,శనిగరపు అంజి, నందికొండ మహేందర్,రెడ్డి గొర్ల కుమార్,సోమిరెడ్డి మల్లయ్య, వాసాల అంకుస్,తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపల్లిగూడెం వంగపల్లి ఆరోగ్య ఉపకేంద్రాలలో డి ఎం హెచ్ ఓ తనిఖీ



**కమలాపూర్ ఏప్రిల్ 03(మన వార్త ప్రతినిధి ఏలిమి రాజు)**

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం వంగపల్లి గ్రామాలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను గురువారం డి ఎం హెచ్ ఓ అప్పయ్య తనిఖీ చేసారు బాలంత సేవలు వయోవృద్దుల సేవలు ఉపకేంద్రంలో అందుతున్న సేవలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేసారు ప్రసవానంతరం సంవత్సరం వరకు కూడా తల్లులకు ఫాలోఅప్ సేవలు అందించాలని అన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ యువ నాయకుడు కప్ప భాస్కర్ జన్మదిన వేడుకలు



**గజ్వేల్ ఏప్రిల్ 03 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రెండవ వార్డు క్యాసారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు కప్ప భాస్కర్ జన్మదినం సందర్భంగా గురువారం గజ్వేల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు మోహన్నగారి రాజు, కాంగ్రెస్ యువ నాయకుడు ఉప్పల ప్రవీణ్ ఆధ్వర్యంలో కప్ప భాస్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించిన అనంతరం మోహన్నగారి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ యువ నాయకుడు కప్ప భాస్కర్ కు మంచి రాజకీయ భవిష్యత్తు ఉన్నదని, కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న కప్ప భాస్కర్ రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అని అన్నారు, ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ,గజ్వేల్ పట్టణ పద్మశాలి సంఘం యువజన విభాగం అధ్యక్షుడు ప్రేమ్ కుమార్,సమీర్,రాజు, కరుణాకర్ రెడ్డి,చింటూ,తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న జిల్లా అదనపు కలెక్టర్..



**వేములవాడ , ఏప్రిల్ 03 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని గురువారం జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్, దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ పర్యవేక్షకులు ప్రసాదం అందజేశారు.

## మంత్రివర్గ విస్తరణలో మరో ట్విస్ట్ సోనియా రాహుల్ గాంధీలతో నేతల భేటీ



**-బీసీలకు మంత్రి పదవులపై చర్చ..**

**-నేతలు మరింత కష్టపడాలి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఢిల్లీ పార్లమెంట్‌లో ఇవాళ (గురువారం) కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ , రాహుల్ గాంధీని తెలంగాణ కాంగ్రెస్ నేతల బృందం కలిశారు. జంతర్ మంతర్‌లో బీసీ రిజర్వేషన్ల ధర్నా వివరాలను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు పొన్నం ప్రభాకర్ , కొండా సురేఖ , ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్ , బీర్ల ఆయిలయ్య , రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ , షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. మంత్రులు , ఎంపీలను సోనియా గాంధీ ఆప్యాయంగా పలకరించారు. ఢిల్లీ పర్యటనలో తెలంగాణ కాంగ్రెస్ నేతల బృందం బిజీగా ఉన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే , కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీని గురువారం రోజు మర్యాద పూర్వకంగా అధిష్టానం పెద్దలను కలిశారు. అధిష్టానం పెద్దలతో తెలంగాణ రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలపై నేతలు చర్చించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై జంతర్ మంతర్‌లో పాల్గొన్నట్లు సోనియాకు విప్ బీర్ల ఆయిలయ్య వివరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలని ఈ సందర్భంగా నేతలకు సోనియా గాంధీ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ ప్రజలు ఎప్పుడూ కాంగ్రెస్‌కు వెన్నంటే ఉన్నారని వారికి చేసే మేలు ప్రజలు మరవరని అన్నారు. బీసీ రిజర్వేషన్లు బడుగు బలహీన వర్గాల జీవితాల్లో మార్పులు తెస్తాయని ఉద్ఘాటించారు. నేతలు మరింత కష్టపడాలని..అందరికి సంక్షేమ పథకాలు అందించాలని సోనియా గాంధీ సూచించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై పార్లమెంట్‌లో మోదీ ప్రభుత్వంతో బలంగా కొట్లాడుతామని రాహుల్ గాంధీ అన్నారు. కేంద్ర వైఖరిని మీరు ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాహుల్ గాంధీ తెలిపారు. సోనియా , రాహుల్ గాంధీలతో భేటీ అనంతరం టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ చిత్తశుద్ధితో 42 శాతం రిజర్వేషన్లు అమలుకు ఆమోదం తెలిపిందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , విప్ బీర్ల ఆయిలయ్య వ్యాఖ్యానించారు. ఓబీసీలు తెలంగాణలో 56 శాతం ఉన్నారని లెక్క తేలిందన్నారు. అన్ని కుల సంఘాలు చేసిన ధర్నాకు 18 పార్టీల నేతలు మద్దతు తెలిపారని చెప్పారు. సోనియా గాంధీ , రాహుల్ గాంధీని ఇవాళ కలిశామని రాష్ట అంశాలను వివరించామన్నారు. బీజేపీ నేతలు జంతర్ మంతర్ ధర్నాకు రాకుండా మొఖం చాటేశారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం , కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. 9వ షెడ్యూల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా ప్రధాని మోదీని తెలంగాణ బీజేపీ నేతలు ఒప్పించాలని మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య కోరారు.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న తెలంగాణ ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**వేములవాడ , ఏప్రిల్ 03 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా లో పర్యటన నేపథ్యంలో వేములవాడ రాజన్న ను దర్శించుకునేందుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మరియు సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబూ నాయక్ ,కొంకటి లక్ష్మీనారాయణ,జిల్లా శంకర్,రేణికుంట్ల ప్రవీణ్,లకు ఆలయ ఈఓ కె వినోద్ మరియు ఆర్డీవో ఎస్ రాజేశ్వర్ లు ఆలయ గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కలు అందించి స్వాగతించారు వీరి వెంట స్థానిక తాసిల్దార్ విజయ ప్రకాష్ ఆలయ ఏ ఈ ఓ అశోక్ మరియు జిల్లా యంత్రాంగం ఉన్నారు.

## ఐసిడిఎస్ అంగన్వాడి టీచర్లు సూపర్ వైజర్లకు న్యాయ విజ్ఞాన సదస్సు




**-హాజరైన జిల్లా ప్రధాన న్యాయస్థాన సంస్థ కార్యదర్శి వి.మాధవి లత..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ , యాదాద్రి భువనగిరి అధ్యక్షులు , జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు జిల్లా న్యాయస్థానం సంస్థ కార్యదర్శి వి. మాధవి లత గురువారం రోజు బీబీనగర్ ఐసిడిఎస్ అంగన్వాడి టీచర్లకు , సూపర్ వైజర్లకు న్యాయ విజ్ఞాన సదస్సును స్థానిక ఎంపీడీవో కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించి , సదస్సులో పాల్గొన్న అంగన్వాడి టీచర్లకు బాలల హక్కులు , గర్భస్థ శిశు లింగ నిర్ధారణను నిషేధించే చట్టం , బాల్య వివాహాల నిషేధ చట్టం , గృహహింస బాధితులకు ఇచ్చే పరిహార చట్టాలు , పథకం మొదలగు వాటిపై అవగాహన కల్పించారు. బాలిక సంరక్షణ సమితి అధ్యక్షులు బండారు జయశ్రీ మైనర్ బాలికల పరిరక్షణ , సంస్థ అందిస్తున్న సేవలు వాటిపై వివరించారు. అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ప్రకాశ్ రెడ్డి వివిధ చట్టాలలో , రాజ్యాంగంలో మహిళలకు కల్పించిన హక్కులపై అవగాహన కల్పించారు. అదనపు సిడిపిఓ రమ సంస్థ అందిస్తున్న సేవలపై వివరించారు. ఈ కార్యాక్రమంలో సి డబ్ల్యూ సి సభ్యులు రుద్రమదేవి , బీబీనగర్ సి డి పి ఓ సూపర్ వైజర్ లలిత , అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.


## సారపాక సంత వేలంపాట రసభస



**బూర్గంపాడు/ మనవార్త :**

బూర్గంపాడు మండలం మేజర్ పంచాయితీ సారపాక వేలం సంతపాట రసభసగా మారింది. అఖిలపక్షము, స్థానికులు జాతీయ రహదారిపై సంత నిర్వహించరాదు అని సంత పాటను వ్యతిరేకించారు.సారపాక సంతకు ప్రత్యేక స్థలము లేనందున శాశ్వత స్థలం చూపిస్తేనే సంత పాట నిర్వహించాలని అఖిలపక్ష నేతల ఆందోళన చేశారు. ఈరసభస నేపద్యంలో వేలంపాటను వాయిదా వేసినటట్టు ఈవో మహేష్ తెలిపారు. సారపాకలో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ సంతకు స్థలాన్ని కేటాయించలేని అధికారులు, ముందుగా ప్రత్యేక స్థలాన్ని సేకరించిన తరువాతనే సంత వేలంపాట నిర్వహించాలని గ్రామస్తులు అధికారులను డిమాండ్ చేశారు. జాతీయ రహదారిపై సంత ఏర్పాటు చేయడం వలన ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు. నిత్యం రద్దీగా ఉండే సారపాకలో ఐటీసీ పరిశ్రమ ఉద్యోగులతో, భద్రాచల పుణ్యక్షేత్రానికి వెళ్లే భక్తులతో రద్దీగే ఉండే రోడ్ల మీద కూరగాయల సంత నిర్వహించటం కుదరదని అఖిలపక్షం, స్థానికులు పూర్తిస్థాయిలో అధికారులపై మండిపడ్డారు. కొందరు పబ్లిక్ టాయిలెట్స్, క్రీడా మైదానం కూడా నిర్మించాలని నినాదాలు చేశారు. ప్రభుత్వ భూమి ఆరు ఎకరాల స్థలం ఉన్నట్లు కొందరు బహిరంగంగా గుసగుసలాడుతున్నారు అట్టి స్థలాన్ని ప్రభుత్వం స్వాధీన పరుచుకొని సారపాక పంచాయతీకి కావలసిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకునే విధంగా ఆ స్థలం వీలుంటుందని కొందరు సూచించారు.

## స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామికి తిరుప్పావడ సేవ



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**కలియుగ ప్రత్యక్ష దైవమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో నేటి ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణాచార్యులు తెలిపారు. గురువారం సందర్భంగా సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం కోసం స్వామి వారికి జరిపే అన్న కూటోత్సవాన్నే తిరుప్పావడ సేవ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ సేవ జరుగుతుంది. స్వర్ణగిరీశునికి సుమారు 450 కిలోల అన్న ప్రసాదం అనగా లడ్డు , వడ , తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో స్వామివారికి అర్చించి కర్పూర మంగళహారతులను సమర్పిస్తారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 2800 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తులు తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని ఆర్చించి కర్పూర మంగళహారతులను సమర్పించగా శ్రీవారిని భక్తులు నయనానందకరంగా దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# హసన్ పర్తి గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక



**-అధ్యక్షులుగా పిట్టల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి జన్ను కిషన్...**

**హసన్ పర్తి ఏప్రిల్ 03(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా హసన్పర్తి గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.హసన్ పర్తి జడ్. పి. హెచ్. ఎస్ హైస్కూల్లో హసన్ పర్తి పౌర సమాజం జేఏసీ చైర్మన్ అనుమాండ్ల విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించరు.ఈ సమావేశంలో హసన్పర్తి నూతన గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా పిట్టల కుమారస్వామి,కన్వీనర్ గా పెద్దమ్మ శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శిగా జన్ను కిషన్ గౌరవ అధ్యక్షులు గా గురుమూర్తి శివకుమార్ గౌరవ సలహాదారు అనుమాండ్ల విద్యాసాగర్ కో కన్వీనర్,దీకొండ బిక్షపతి, ఎస్టి రమేష్ ఉపాధ్యక్షులు,దాడి రాజు యాదవ్,నల్ల కిరణ్,పెద్దమ్మ క్రాంతికుమార్ ముదిరాజ్,మానుపాటి రమేష్,గోపరాజు కుమారస్వామి,పోతరాజు మధుకర్ కోశాధికారిగా జనగాని ప్రశాంత్ గౌడ్ ఉపకోశాధికారి మేకల హరిశంకర్ కార్యదర్శి వేల్పుల సాయికుమార్,శీలం వంశీ సంయుక్త కార్యదర్శి,పెద్దమ్మ ప్రశాంత్,వెలిగేటి తిరుపతిరెడ్డి మీడియా ఇంచార్జ్ దాడి చిరంజీవి యాదవ్ కార్యవర్గ సభ్యులు మట్టెడ సుమన్, మర్రి శ్రీనివాస్,కర్ణ కంటి రాకేష్ చారి,బొల్లు యుగేందర్, ఉప్పుల సురేందర్,సట్కూరి సంతోష్ రాజ్, గంట నగేష్ కన్నయ్య, ఓదెల కనకయ్య, ఎస్టి రాజు ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పిట్టల కుమారస్వామి మాట్లాడుతూ.పట్టణ సమస్యలను పరిష్కరించుకోవడానికి,ప్రజా ప్రతినిధుల,ప్రభుత్వం, అధికారుల దృష్టికి ప్రజల సమస్యలను తీసుకు వెళ్లడానికి రాజకీయాలకతీతంగా అభివృద్ధి కమిటీ పనిచేస్తుందన్నారు.గ్రామాన్ని అభివృద్ధి దశలో తీసుకవెళ్లేందుకు తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు.ఇందుకు గ్రామస్తులు కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాటేటి భాస్కర్ చేనేత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు హసన్ పర్తి, హసన్పర్తి గ్రామ పురోహితులు గురుమూర్తి గురుదత్తు,బి ఆర్ ఎస్ యూత్ నాయకులు జిర్ర అనిల్ కుమార్ దాసరి నగేష్ , విద్యార్థి జేఏసీ అధ్యక్షులు చెన్నూరి శ్రీకాంత్, బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు ఇమ్మడి రాజేందర్,ఆర్ టి సి కార్మిక సంఘం నాయకులు మేకల యుగేందర్ మొదలగువారు పాల్గొన్నారు.

# లింగారెడ్డి పల్లి లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం



**గజ్వేల్ ఏప్రిల్ 03 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం లింగారెడ్డి పల్లి గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఇటీవల ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో డీలర్ తోట ప్రకాష్, మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి స్వామి, తాజా మాజీ ఉ పసర్పంచ్ తోట శ్రీనివాస్, మల్లేశం, కుమ్మరి స్వామి, మంద ఎల్లం,మహేందర్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి మహిళకు గాయాలు..



**శంకరపట్నం:ఏప్రిల్03(మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)** ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఓ మహిళకు గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..కరీంనగర్ జిల్లా(మండలం) దుర్షేడ్ గ్రామానికి చెందిన గాజుల చంద్రకళ(55)తన కుమారుడు విక్రమ్ తో కలిసి శంకరపట్నం మండలం ముత్తారం తన వియ్యపురాలు దహన సంస్కారాలకు వచ్చి తిరుగు ప్రయాణంలో వెళుతుండగా ముత్తారం గుట్ట దగ్గర బైకు అదుపుతప్పడంతో చంద్రకళ బైక్ మీద నుండి కింద పడడంతో చంద్రకళకు కాళ్లకు చేతులకు ముఖానికి గాయాలు అయ్యాయి.అది చూసిన స్థానికులు 108 కి ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి,పైలెట్ కాజా ఖలీల్ ఉల్లా హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని చంద్రకళను అంబులెన్స్ లోనికి తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ కి తరలించారు.

# గంజాయితో పోలీసులకు చిక్కిన యువకుడు




**హనుమకొండ జిల్లా ఏప్రిల్ 03(మనవార్త ప్రతినిధి):**హన్మకొండ బస్ స్టాండ్ సర్కిల్ వద్ద యువకుడు లగేజ్ బ్యాగు పట్టుకొని అనుమానంగా ఉండి పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నం చేయగా యస్.ఐ. కె. కిశోర్ తన సిబ్బందితో అతనిని పట్టుకొని బ్యాగును ఓపెన్ చేసి చూడగా 12 ప్యాకెట్స్ ఎండు గంజాయి ఉండగా స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు హన్మకొండ అడ్మిన్ యస్.ఐ కె. అశోక్ కుమార్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసరు. నెరస్థుల పేర్లు గౌతమ్ భరత్ సింధే, తండ్రి,భరత్ సింధే, జార్జ్, డోస్ బోస్కో వీరిక్సవద్ద నుండి ఎండు గంజాయి స్వాధీనం చేసుకుని గురువారం రిమాండ్ కు తరలిస్తున్నట్లు హనుమకొండ ఎసిపి దేవేందర్ రెడ్డి తెలిపారు వీరిని తనిఖీల్లో పట్టుకున్న పోలీసు సిబ్బందిని ఎసిపి అభినందించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థానిక భవన నిర్మాణ కార్మికులకు అవకాశం కల్పించాలి




**-నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.. సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం త్వరలో నిర్మించబోయే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థానికంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులకే అవకాశం కల్పించాలని సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజు సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం భువనగిరి మండల 2వ మహాసభ దాసరి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గోద శ్రీరాములు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అయ్యాయని అయన ఆరోపించారు. పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ విడుదల చేయడం లేదని , ఆన్లైన్లో నమోదు కోసం కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సమస్యలు పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని అన్నారు. కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు చేయకపోవడం వల్ల కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలు వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ , బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి ఏశాల అశోక్ , ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు పాల్గొన్నారు.అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గౌరవ సలదారులుగా ఎండీ ఇమ్రాన్ , గానబోయిన వెంకటేష్ ,సామల శోభన్ బాబు , గౌరవ అధ్యక్షులుగా దాసరి లక్ష్మయ్య ,అధ్యక్షులుగా తోటకూరి రమేష్ ,ప్రధాన కార్యదర్శి కస్తూరి నర్సింహా , కోశాధికారి తుమ్మల సత్యనారాయణ , కమిటీ సభ్యులుగా కాషపాక హరిబాబు , బూర్గుల ఉప్పాలయ్య లను ఎన్నుకోవడం జరిగింది.

# రాష్ట్రస్థాయి ప్రశంస పత్రాన్ని అందుకున్న జమ్మికుంట మున్సిపల్ కమిషనర్




**జమ్మికుంట:ఏప్రిల్ 03( మన వార్త ప్రతినిధి):** రాష్ట్ర స్థాయిలో ఆస్తి పన్నుల వసూళ్లలో మొదటి స్థానంలో నిలిచిన జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సి.డి. ఎం. ఏ. టి కె శ్రీదేవి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.రాష్ట్ర స్థాయి కమిషనర్ లతో సి. డి. ఎం. ఏ. శ్రీదేవి అధ్యక్షతన ఏం. సి. ఆర్ , హెచ్. ఆర్. డి. హైద్రాబాద్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశ అనంతరం రాష్ట్ర స్థాయిలో ఆస్తి పన్నుల వసూళ్లలో మొదటి స్థానంలో నిలిచిన జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ కు సి.డి. ఎం. ఏ. టి కె శ్రీదేవి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని, మరియు ఎల్లప్పుడు ఉత్తమా ప్రతిభ కనబరుస్తున్నందున అవార్డ్ ను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మా మున్సిపల్ సిబ్బంది, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సామాజిక సంఘాల నేతల సహకారంతో ఇంత గొప్ప ప్రశంస పత్రాన్ని అందుకోగలిగామని, దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా కాంగ్రెస్ యువ నాయకుడు కప్ప భాస్కర్ జన్మదిన వేడుకలు



**గజ్వేల్ ఏప్రిల్ 03 (మన వార్త ప్రతినిధి జీ)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రెండవ వార్డు క్యాసారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు కప్ప భాస్కర్ జన్మదినం సందర్భంగా గురువారం గజ్వేల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు మోహన్నగారి రాజు, కాంగ్రెస్ యువ నాయకుడు ఉప్పల ప్రవీణ్ ఆధ్వర్యంలో కప్ప భాస్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించిన అనంతరం మోహన్నగారి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ యువ నాయకుడు కప్ప భాస్కర్ కు మంచి రాజకీయ భవిష్యత్తు ఉన్నదని, కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న కప్ప భాస్కర్ రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ జన్మదిన శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది అని అన్నారు, ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ,గజ్వేల్ పట్టణ పద్మశాలి సంఘం యువజన విభాగం అధ్యక్షుడు ప్రేమ్ కుమార్,సమీర్,రాజు,చింటూ,కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు విచ్చేసిన ఎస్సీ, ఎస్టీ కమీషన్,మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్



**వేములవాడ , ఏప్రిల్ 03 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):** జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కుస్రం నీలా దేవి, కొంకటి లక్ష్మీనారాయణ, రేణికుంట ప్రవీణ్ లు జిల్లా పర్యటనకు రాగా,కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషన్ చైర్మన్, సభ్యులు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గెస్ట్ హౌస్ కు చేరుకోగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ వారికి పుష్పగుచ్ఛం అందజేశారు. శుక్రవారం ఉ దయం శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్న అనంతరం రాజన్న సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా అధికారులతో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు సమీక్ష నిర్వహించనున్నారు.ఇక్కడ అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్, వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, ఎస్సీ అభివృద్ధి అధికారి రాజమనోహర్ రావు, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, తదితరులు ఉన్నారు.

# కొత్తగూడెం నియోజవర్గ బీఎస్పీ అధ్యక్షుడుగా. కురుమేల్ల శంకర్ నియమాకం



**-పార్టీలోకి ఆహ్వానించిన. బిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు. తడికేల శివకుమార్..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 3 ( మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. చుంచుపల్లి మండల పరిధిలోని. బీసీ సంక్షేమ సంఘం ఆఫీసు నందు. బీసీ నాయకుడు. ఉద్యమకారుడు. కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉ ండే వ్యక్తి. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ. ప్రజా సమస్యలపై పోరాడుతున్న వ్యక్తి. బీసీ సంఘాన్ని ముందుకు తీసుకుపోయిన వ్యక్తి. ఎన్నో ఉద్యమాలకు శ్రీకారం చుట్టి. బీసీ సంఘాన్ని బలోపేతం చేసిన యువ నాయకుడు. తీన్మార్ మల్లన్న స్ఫూర్తితో. ముందడుగు వేస్తున్న. మన యువ నాయకుడు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. ప్రజల కష్టసుఖాలు ఎదిగిన నేత. ఈరోజు బీఎస్పీ పార్టీ ఆయన చేసిన సేవలు గుర్తించి. కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులుగా. నియమించడం జరిగింది. నాయందు నమ్మకముతో. ఈ పదవి ఇచ్చినందుకు. పార్టీ అధిష్టానానికి. జిల్లా అధ్యక్షుడికి. రుణపడి ఉంటాను అని. ఈ నియోజకవర్గం లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని. ఆయన అన్నారు. ఇకనుంచి. కాంగ్రెస్ పార్టీ. ప్రవేశపెట్టిన 6 గంట గ్యారెంటీలో భాగంగా. ప్రజల్లో మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై. గలమెత్తి కొట్లాడే యువ నాయకుడు. ప్రజల పక్షాన కొట్లాడే నాయకుడు. ఈ నియోజకవర్గంలో పని చేయడానికి వచ్చిన. మన యువ నాయకుని నియోజకవర్గ ప్రజలు ఆస్వాదించాలని. ఆయనకు మద్దతుగా అండదండ లాగా ఉండాలని. ఈ నియోజకవర్గంలో ప్రజలను. కోరుకుంటున్నాను. బిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు తడికేల శివకుమార్.

## సన్న బియ్యం పంపిణీ లో కలుతులు నాసిరకం..



**-నివ్వెర పోతున్న లబ్ధిదారులు...**
**- అధికారులు పర్యవేక్షించాలి...**

**జమ్మికుంట, ఏప్రిల్ 03( మన వార్త ప్రతినిధి ):**
నిరుపేద లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో నాసిరకం కలుతులు వస్తున్నాయి. ధనిక, పేద తారతమ్యం లేకుండా నిరుపేదలు తృప్తిగా కడుపునిండా అన్నం తినాలనే ధ్యేయంతో కాంగ్రెసు ప్రభుత్వం సన్న బియ్యాన్ని లబ్ధిదారులకు ఉగాది పండగ నుండి పంపిణీ చేస్తుంది.సన్న బియ్యంతో పుష్టిగా తినాలనే కోరికతో అనడపడుతున్న లబ్దిదారులు సంతోషంతో రేషన్ దుకాణానికి వెళ్తే నిర్ నిరుత్సాహం ఎదురవుతుంది.పట్టణంలోని కొన్ని రేషన్ దుకాణాలో సన్నబియ్యనికి బదులు కలుతులతోకూడిన నాసిరకం బియ్యం పంపిణీ జరుగుతుంది.కలుతులతోకూడిన నాసిరకం బియ్యాన్ని చూసి లబ్దిదారులు నివ్వెర పోతున్నారు.డీలర్లను ప్రశ్నిస్తే మాకు ఏమి తెలియదు ఇలానే వచ్చాయని సమాధానం చెపుతున్నారని లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు పరిశీలించి కలుతులతోకూడిన నాసిరకం బియ్యాన్ని వెనక్కి పంపించి మేలైన సన్న బియ్యాన్ని పంపిణీ చేసి నిరుపేదలు సంతృప్తిగా అన్నం తినేలా చూడాలని కోరుతున్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకంలో దివ్యంగులకు 5 శాతం రిజర్వేషన్



**-మహిళ, శిశు, దివ్యంగుల, వయోవృద్ధుల జిల్లా సంక్షేమ అధికారిని కే. శిరీష...**

**ములుగు ఏప్రిల్ 3 మనవార్త**
ములుగు జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం నందు స్వయం ఉపాధి పొందుట కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నది. కాగా ఇట్టి పథకము నందు దరఖాస్తు చేసుకొను దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ అమలులో ఉన్న విషయం దృష్ట్యా ప్రతి ఒక్క దివ్యాంగులు ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని లోన్ కొరకు దరఖాస్తు చేసుకోగలరు. మొత్తం కేటాయించిన యూనిట్లలో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ అమలవుతుంది.ఈ యొక్క అవకాశం ఏప్రిల్ 14 వరకు పొడగించడం జరిగినది. కావున ఆసక్తిగల ప్రతి ఒక్క దివ్యాంగులు రాజీవ్ యువ వికాసం పథకం నందు దరఖాస్తు చేసుకోగలరని జిల్లా సంక్షేమ అధికారి, మహిళా ,శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, శ్రీమతి. కే. శిరీష పత్రిక ప్రకటనలో తెలియజేచారు.

## విత్తన మరియు ఎరువుల పురుగు మందుల డీలర్లకు శిక్షణ



**రామాయంపేట,ఏప్రిల్ 3(మన వార్త)**
రామయంపేట వ్యవసాయ డివిజన్ పరిధిలో గల రామాయంపేట నిజాంపేట నార్సింగి చేగుంట మండలాలకు చెందిన విత్తన మరియు పురుగుమందుల డీలర్లకు విత్తన మరియు పురుగుమందుల చట్టాలపై మరియు నెలవారి నివేదికలను ఆన్లైన్ విధానంలో పొందుపరిచే పద్ధతిపై ఈరోజు రైతు వేదిక రామాయంపేట నందు శిక్షణ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇన్చార్జి వ్యవసాయ సంచాలకులు రాజ నారాయణ మాట్లాడుతూ ఎరువుల మరియు పురుగుమందుల విత్తన చట్టాలకు అనుగుణంగా డీలర్లు విత్తన మరియు పురుగుమందుల వ్యాపారం చేయాలని అదేవిధంగా ఈ చట్టాలకు అనుగుణంగా వ్యాపారం నిర్వహించే క్రమంలో నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని విత్తన మరియు ఎరువులు పురుగు మందుల అమ్మకము మరియు నిలువ వివరాలను ఫార్మ్ డి మరియు అపెండిక్స్ బి రూపంలో వ్యవసాయ శాఖకు ప్రతి నెల అందజేయాలని ఈ నివేదికలను ఆన్లైన్లో లైసెన్స్ మేనేజ్మెంట్ సిస్టం నందు పొందుపరిచి నివేదికలను అందించాల్సి ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నార్సింగి మండల వ్యవసాయ అధికారి శ్రీ యాదగిరి మరియు నిజాంపేట మండల వ్యవసాయ అధికారి శ్రీ సోమలింగారెడ్డి వ్యవసాయ విస్తీర్ణాధికారి ప్రవీణ్ తోపాటుగా డివిజన్ పరిధిలో ఎరువుల మరియు విత్తనాల డీలర్లు పాల్గొనడం జరిగింది.

## ఆందోల్ లో సన్న బియ్యం పంపిణీ నీ ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా



**తెలంగాణ స్టేట్ ఇంచార్జ్, భాస్కర్ చారి,ఏప్రిల్3, మనవార్త.**
రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత పథకంలో భాగంగా ఆందోల్ - జోగిపేట కేంద్రంలోని మార్కెట్ గంజ్ లో ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు సన్న బియ్యం ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థలో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి రేషన్ కార్డులను, ఇందిరమ్మ ఇండ్లను, ఇండ్ల స్థలాలను అందజేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల 85 లక్షల మంది లబ్ధిదారులకు ఒక కోటి 81 లక్షల 696 మెట్రిక్ టన్నుల సన్నబియాన్ని ప్రతి కుటుంబం లోని సభ్యులకి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. సంగారెడ్డి జిల్లాలోని 846 చౌక ధరల దుకాణాల ద్వారా 3లక్షల 78,728 తెల్ల రేషన్ కార్డులు, అందులో 26, వేల 115 అంత్యోదయ కార్డులు, 100 అన్నపూర్ణ కార్డుల ద్వారా 12 లక్షల 32,274 మంది సభ్యులకు సన్న బియ్యం పంపిణీ ద్వారా లబ్ధి చేకూరుతుందని మంత్రి వెల్లడించారు. ఆహార భద్రత కార్డులోని ప్రతి ఒక్క కుటుంబ సభ్యులకి ఆరు కిలోల చొప్పున, అంత్యోదయ కార్డు ఒక్కంటికి 35 కిలోలు చొప్పున, అన్నపూర్ణ కార్డు ఒక్కంటికి 10 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులందరికి నాణ్యమైన బియ్యాన్ని అందజేస్తున్నాం అన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ మాధురి, ఆర్డీవో పాండు,మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు శ్రీనివాస్ రెడ్డి,అంబదాసు,నియోజకవర్గ నాయకులు సురేందర్ గౌడ్, స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### హెచ్‌సియులో విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేసినట్లు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్

## మీడియాలోని కొన్ని విభాగాలలో వార్తలు వచ్చాయి



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 3 (మన వార్త ప్రతినిధి)**
విద్యార్థులపై ఎలాంటి లాఠీచార్జి జరగలేదని తెలియజేసారు. నిరసన తెలుపుతున్న విద్యార్థుల గుంపులోని కొంతమంది వ్యక్తులు విధుల్లో ఉన్న పురుషులు మరియు మహిళా పోలీసు సిబ్బందిని దూరంగా నెట్టివేసి, పట్టుకున్న తాడును లాక్కునేందుకు ప్రయత్నించారు,తాడును వెనక్కి తీసుకోవడానికి మరియు పోలీసు వ్యక్తిని నెట్టడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తులను పంపడానికి కనీస శక్తిని ఉపయోగించాల్సి వచ్చింది, ఇది అందుబాటులో ఉన్న వీడియోల నుండి చాలా స్పష్టంగా ఉంది,శాంతి మరియు శాంతిభద్రతలకు భంగం కలగకుండా ఉ ఒడేందుకు వాటాదారులందరూ వాటిపై ఆధారపడే ముందు ప్రసారం చేయబడే ఏదైనా వార్తలను ధృవీకరించాలని అభ్యర్థించబడింది.

## నేషనల్ యూత్ అవార్డు అందుకున్న శివ కుమార్..



**-ఢిల్లీ పార్లమెంట్ లో అత్యుత్తమ యువ పురస్కారం అందజేత..**
కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ కు భారత దేశంలో యువతకు అందించే అత్యుత్తమ నేషనల్ యూత్ అవార్డు ను ఢిల్లీ పార్లమెంట్ లో భారత యువజన మరియు క్రీడా సర్వీసులు శాఖ క్యాబినెట్ మంత్రి మన్సుఖ్ మండవియా చేతుల మీదగా ప్రధానం చేసారు. 2022-23 సంకు గాను దేశంలో 12మంది యువతకు అందించిన అవార్డులో శివకుమార్ కు చోటు దక్కడం తెలంగాణ రాష్ట్రానికి గర్వ కారణం అని పలువురు అభినందనలు తెలియజెస్తున్నారు. అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లోను కలిపి నేషనల్ యూత్ అవార్డు శివ కుమార్ కే అవార్డు రావడం ప్రత్యేకం. శివ కుమార్ గత 13 సం గా పర్యావరణ, యువత చైతన్యం, నిరుపేదలకు అందించిన సేవలు, వ్యవసాయ లో రైతులకు శివ అగ్రి క్లినిక్ సోషల్ మీడియా ద్వారా అందించిన కృషి, సామజిక చైతన్యం పై అనేక కార్యక్రమలు, అవయవధానం వంటి కార్యక్రమలను గుర్తించి ఈ అవార్డును అందజేశారు అని తెలిపారు. పార్లమెంట్ లో శివ కుమార్ కు అవార్డు ప్రధానం కార్యక్రమంలో తన సేవలను అందరి ముందు ప్రస్థావిస్తూ ఘనంగా అవార్డు అందజేశారు. శివ కుమార్ కు అవార్డు ప్రధానం చేసిన వారిలో యువజన క్రీడా సర్వీసులు శాఖ సహాయ మంత్రి రక్షా ఖాడ్సే, అధికారులు తదితరులు అందజేశారు.

## బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు ఖబడ్దార్



**- 12వేల మంది సర్పంచ్ల ఊసురు పోసుకున్న బిఆర్ఎస్..**
**- అభివృద్ధి చూసి ఓర్వలేక హరీష్ రావు కల్వకుర్తి పర్యటన..**
**- కాంగ్రెస్ ప్రభుత్వంది ప్రజాపాలన...**
**- మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్..**

కల్వకుర్తి అభివృద్ధికై ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ నేతృత్వంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు వందల కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ పైలెట్ ప్రాజెక్టు కింద కల్వకుర్తి అభివృద్ధికి సహకారం అందిస్తున్నారని మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ తెలిపారు.అభివృద్ధికై కంకణం కట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బిఆర్ఎస్ మాజీమంత్రులు హరీష్ రావు,సబితా ఇంద్రారెడ్డి ,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విమర్శ చేయడం సిగ్గుచేటనీ వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.గురువారం కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్ మండలంలో బిఆర్ఎస్ మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు పర్యటించి కాంగ్రెస్ పై విమర్శలు చేయడం తగదని నాయకులపై మండిపడ్డారు.12వేల మంది సర్పంచ్‌ల ఊసురు తగిలి బిఆర్ఎస్ ప్రభుత్వం కుప్ప కూలిన సంగతి మరచి హరీష్ రావు మాట్లాడటం హేమమైన చర్యాఅని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదల భూములు కబ్జాలతో పాటు అనేక అన్యాయాలు అక్రమాలు చేసి ఈ రోజు అభివృద్ధికై పాటుపడుతున్న రేవంత్ సర్కారును విమర్శిస్తే సహించలేమనీ మీకు గత ఎన్నికలలోనే ప్రజలు గుణపాఠం చెప్పారన్నారు. అభివృద్ధి చూసి ఓర్వలేకే కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని గత 10 సంవత్సరంలో బిఆర్ఎస్ పాలనలో ఎనాడు కల్వకుర్తి ప్రాంతాన్ని పట్టించుకోకుండా రేషన్ కార్డులు,డబుల్ బెడ్ రూం అంటు ప్రజా సంక్షేమ పథకాలు తుంగలో తొక్కి కల్వకుర్తిలో విద్య వ్యవస్థను సర్వనాశనం చేసింది గత బిఆర్ఎస్ ప్రభుత్వంమనీ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కల్వకుర్తి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తూ కసిరెడ్డి నారాయణరెడ్డి నాయకత్వంలో మునుముందు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి కల్వకుర్తి ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా కృషి చేస్తామని వారు సూచించారు. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఎమ్మెల్యే సమక్షంలో యాదవ సోదరులకు గొర్రెలు ఇప్పిస్తామని డీడీలు కట్టించుకుని వారిని ఏమాత్రం పట్టించుకోకుండా నట్టేట ముంచారని వారు ధ్వజమెత్తారు.మోసలకు మారు పేరుగా వస్తున్న బిఆర్ఎస్ పార్టీ ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శ చేయడం సిగ్గుచేటనీ తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## భవిష్యత్ తరాలకు రాజ్యాంగ ఫలాలు అందించే పార్టీ కాంగ్రెస్..



**-పిసిసి సభ్యులు శ్రీ పత్తి కృష్ణారెడ్డి...**

**హుజూరాబాద్,ఏప్రిల్ 03( మన వార్త ప్రతినిధి):**
ఏఐసిసి పిలుపు మేరకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు గురువారం హుజురాబాద్ మండల పరిధిలోని వెంకట్రావుపల్లి గ్రామంలో జై బాపు,జై భీం,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. పిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి కార్యకర్తలతో వాడ,వాడలా పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు రాజ్యాంగ ఫలాలు అందించే పార్టీ కాంగ్రెస్ అని,బీజేపీ ఒంటెద్దు పోకడలతో రాజ్యాంగాన్ని అవమానిస్తుంది అని అన్నారు. భారత రాజ్యాంగాన్ని మరియు భారత దేశ సౌభ్రాతృత్వాన్ని కాపాడే శక్తి కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమములో నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్, నర్సింగ్ కళాశాలల హాస్టల్స్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



**-సంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, ఇంజనీరింగ్ అధికారులతో మంత్రి సమీక్ష.**
**-మెడికల్ హబ్‌గా ఆందోల్.**
**-వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా జిల్లా సమీక్షలో వెల్లడి.**
**తెలంగాణస్టేట్ఇంచార్జ్, భాస్కర్ చారి,ఏప్రిల్3, మనవార్త.**


సంగారెడ్డి మెడికల్ కళాశాల, ఆందోల్ నర్సింగ్ కళాశాల లోని హాస్టల్స్ నిర్మాణ పనులు వెంటనే పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వైద్య, ఆరోగ్య , ఇంజనీరింగ్ శాఖ అధికారులకు దిశ నిర్దేశం. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరుతో కలిసి కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో డిఎంహెచ్వో, టీజీఎంఎస్డీసీ ఇంజనీరింగ్ అధికారులు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, సంబంధిత శాఖల అధికారులతో వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు, నిర్మాణం పనుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ వైద్య శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంగారెడ్డి మెడికల్ కళాశాల ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో విద్యార్థుల వసతి గృహం నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తరగతి గదుల నిర్మాణం, అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయ భవనాల నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అందోల్ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణంతో పాటు విద్యార్థుల వసతి గృహం నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఆందోల్ ను మెడికల్ హబ్ గా రూపొందించడంలో భాగంగా వట్పల్లి, కంకోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణం పనులు వెంటనే పూర్తిచేసి ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి, నిర్మాణ పనులలో ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని,వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.

## దాతల సహకారం అభినందనీయం..



**జమ్మికుంట,ఏప్రిల్ 03( మన వార్త ప్రతినిధి):**
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేసిన దాతల సహకారం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్లు ప్రొఫెసర్ యాదగిరి, ప్రొఫెసర్ రాజేందర్ సింగ్ మరియు అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి. బాలభాస్కర్ అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం దాతలైన కళాశాల పూర్వ విద్యార్థులు, కాటన్ మిల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు బచ్చు భాస్కర్, కాటన్ మిల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దొనకొండ మల్లారెడ్డిల సహకారంతో కళాశాల ప్రిన్సిపాల్ బి. రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని అంతర్జాల వేదిక ద్వారా వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసిన దాతలను, కళాశాల ప్రిన్సిపాల్ ను, అధ్యాపకులను వారు అభినందించారు. కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కల్పించడం వల్ల మరింత మెరుగైన ఫలితాలను సాధించవచ్చునన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకొని కేంద్రీయ, రాష్ట్రీయ విశ్వవిద్యాలయాలలో పీజీ సీట్లను సాధించాలని సూచించారు. సమయం వృథా చేయకుండా ఉద్యోగ పోటీ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధమవ్వాలన్నారు. అనంతరం దాతలైన బచ్చు భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందు ముందు కళాశాలకు మరింత తన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు దాతయైనా బచ్చు భాస్కర్ ను శాలువా, పుష్ప గుచ్ఛంతో ఘణంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్-ప్రిన్సిపాల్ ఎస్. ఓదెలు కుమార్ రాజేంద్రం, గణేష్, డా. శ్యామల,మాధవి, వి.కిరణ్ కుమార్, సి. రాజకుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ళందకుంట శ్రీ సీతారాముల బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



**-ఆలయ కార్య నిర్వహణ అధికారి కంది సుధాకర్.**
**జమ్మికుంట, ఏప్రిల్ 03( మన వార్త ప్రతినిధి):**శ్రీ సీతారాముల బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కంది సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఈవో విలేకరులతో మాట్లాడుతూ అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీసీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. సీతారాముల బ్రహ్మోత్సవాలు ఈనెల 4వ తేదీ నుండి ప్రారంభమవుతాయని ఆరవ తేదీన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందని, దూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొంటారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసినట్లు అలాగే చలువ పందిళ్లను వేసినట్లు తెలిపారు. కళ్యాణ మహోత్సవం రోజున భక్తులకు భోజన ఏర్పాట్లను జమ్మికుంట మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిదా...



**-మట్ట పవన్ రెడ్డి బీజేపీ సీనియర్ నాయకుడు...**
**జమ్మికుంట,ఏప్రిల్ 03( మన వార్త ప్రతినిధి):**
ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కరోనా సమయం నుండి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచితంగా 5 కిలోల బియ్యాన్ని ప్రతినెలా ఇవ్వడం జరుగుతుందని,రాబోయే 5 సంవత్సరాల వరకు కూడా ఉచితంగా 5 కిలోల బియ్యాన్ని ఇస్తామని నరేంద్ర మోడి ప్రభుత్వంచెప్పడం జరిగిందని పవన్ రెడ్డి గుర్తు చేశారు.గురువారం ఇళ్ళందకుంట మండలంలోని కనగర్తి గ్రామంలో రేషన్ షాపు ను మండల ఆధ్యక్షుడు బైరెడ్డి రమణా రెడ్డి మరియు స్థానిక బీజేపీ నాయకులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా పవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ కేంద్రం ఇచ్చే 5 కిలోల బియ్యానికి 1కిలో బియ్యం కలిపి ఇచ్చి మొత్తం వాళ్ళే ఇచ్చినట్టు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని పవన్ రెడ్డి మండిపడ్డారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, చెప్పుకోవడానికి చేసింది ఏమిలేక రాష్ట్ర ప్రజల దృష్టిని మరల్చడం కోసం 6 కిలోల సన్న బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని చెప్పి కాంగ్రెస్ నాయకులు రేషన్ షాపుల వద్దకు వెళ్లి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు.దమ్ముంటే కాంగ్రెస్ నాయకులు ఉచిత బియ్యం పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం వాటా ఎంతో తెలుపాలని సవాలు విసిరారు. కాంగ్రెస్ నాయకుల వ్యవహారశైలి సొమ్మొక్కడిది, సోకొక్కడిది లాగా వుందని ఎద్దేవచేశారు. ఇప్పటి కైన కాంగ్రెస్ నాయకు అబద్ధపు ప్రచారాలు ఆపి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కొరకు కృషి చేయాలని పవన్ రెడ్డి సూచించారు.లేనట్లయితే రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పవన్ రెడ్డి తోపాటు మండల బీజేపీ అధ్యక్షుడు బైరెడ్డి రమణా రెడ్డి,నాయకులు ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి,అబ్బిడి తిరుపతిరెడ్డి వట్టపల్లి సంజీవ్, రామంచ సంపత్, మట్ట నారాయణరెడ్డి, కొక్కుల దేవేందర్, బుర్ర మల్లయ్య, వట్టపల్లి శరత్ చంద్ర, బ్రహ్మానందం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ...



**శంకరపట్నం:ఎప్రిల్03(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఆదేశాల మేరకు శంకరపట్నం మండలం లోని వర్క్ సైట్ స్కూల్ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు,వాటర్ బాటిళు ,,పెన్సిల్ లు,నోట్ బుక్స్,మధ్యాహ్న భోజన ప్లేట్స్ ఇతర సామాగ్రి అందజేసినట్లు ఎంఈఓ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సుభాష్, ఉపాధ్యాయులు సీఆర్పీలు మరియు ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## జాక్ ట్రైలర్ రివ్యూ.. సిద్దు జొన్నలగడ్డ మరో కామెడీ థ్రిల్లర్ మామూలుగా లేదు




సిద్దు జొన్నలగడ్డ వరుస చిత్రాలతో ప్రేక్షకులతో అలరిస్తున్న విషయం తెలిసిందే. టిల్లు బ్రాండ్ తో హైదరాబాద్ పోరడిగా చేసిన కామెడీతో తెలుగు ప్రేక్షకులకు చేరువయ్యాడు. తాజాగా ఇపుడు బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో 'జాక్' మూవీతో పలకరించబోతున్నాడు. ఈ మూవీకి కొంచెం క్రాక్ అనేది ఉప శీర్షిక. తాజాగా విడుదల చేసిన ఈ ట్రైలర్ ఆద్యంతం కామెడీతో ఉంది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. జాక్ ఓ స్పై గా నటిస్తున్నట్టు చూపించాడు.జాక్ ట్రైలర్ రివ్యూ.. సిద్దు జొన్నలగడ్డ మరో కామెడీ థ్రిల్లర్ మామూలుగా లేదు..!తన గూఢచర్యం కోసం రకరకాల వేషాలు వేస్తుంటాడు. అది ఈ ట్రైలర్ లో చూపించాడు. మన దేశంలో నాలుగు చోట్ల టెర్రరిస్టులు బాంబులు పెట్టారనే ఇన్ఫర్మేషన్ నేపథ్యంలో ఈ సినిమాను బొమ్మరిల్లు భాస్కర్ తెరకెక్కించాడు. ఈ నేపథ్యంలో హీరో తన టీమ్ తో కలిసి ఎలాంటి ఆపరేషన్ చేసి దేశ ద్రోహుల ఆట కట్టించాడనేదనేదే ఈ సినిమా స్టోరీలా కనిపిస్తోంది. ఈ సినిమాను బొమ్మరిల్లు భాస్కర్ తన మార్క్ ను దాటి హాస్యంతో పూర్తి ఎంటర్టేనర్ గా తెరకెక్కించాడు.టెర్రరిస్టులను, డ్రగ్స్ పట్టుకోవడానికి ప్రకాశ్ రాజ్, జాక్ ఇద్దరు వారి ఆపరేషన్లలో ఇన్వాల్ అవుతాడు. మీరు ఎందుకు లేట్ వచ్చారని జాక్ అడిగితే.. నీకు ఎలాంటి పర్మిషన్స్ అక్కర్లేదు. మాకు పీఎం, ఇతర అధికారుల అనుమతి కావాల్సి ఉంటుంది అంటాడు. అయితే నాది ఆపరేషన్ బటర్ ఫ్లై అని జాక్ అంటే.. నాది ఆపరేషన్ రెడ్ థండర్ అని ప్రకాశ్ రాజ్ సమాధానం ఇస్తాడు. దాంతో థండర్ ఎక్కడైనా రెడ్‌గా ఉంటుందా? అని మరోసారి జాక్ సెటైర్ వేస్తాడు. ఇది ఆద్యంతం ఆసక్తికరంగా ఉంది.